# ఎత్తుకు పైయెత్తు

**★ యం. పద్మావతీదేవి ★**

రామారావు ఏదో బ్యాంకులలో గుమస్తాగా పని చేస్తున్నాడు. పెద్దలు గడించిన ఆస్థి కొంత యింత ఉన్నది. అందుచేత జీవితం సాఫీగానే నడుస్తున్నది. భార్య హేమ కూడా అతని కన్ని విధాలా అనుకూలమైనదే విద్యావతి. సౌందర్యవతి. మంచి అనిపించుకోడానికెన్ని లక్షణాలుంటాలో అన్నీ ఉన్నాయి. కానైతే ఇద్దరికీ ఒక చోట మాత్రం పేచీ వస్తూంటుంది. అతను ఎంత మంచి బట్టలైనా సరే స్వంతానికి తీసుకువస్తే. ఆవిడకు నచ్చవు. ఆవిడెంత పసందుగా పిండి వంటలు తయారుచేసినా అతనికినచ్చవు. అందుచేత ప్రతిపండుగ కూడా వారనుకున్నంత సంతోషంగా జరుగకపోవడం పరిపాటై పోయింది. అయినప్పటికీ ఇద్దరూ కూడా తమ యీ లోటుపాటు లను సర్దుకోవాలని అహర్నిశములూ ప్రయత్నిస్తుంటారు.

సంక్రాంతి పండుగ ఇకమూడు రోజులేఉంది రామారావంతవరకూ భార్యతో బట్టల విషయమై సంప్రదించడంగాని. ఆవిడ అతనితో పిండివంటల గురించి తర్జభర్జనలుగాని చెయ్యలేదు. పండుగ రేపనగా. ఆసాయంత్రము. అతిసుక్రొత్త బట్టలేవో పెట్టెలో సర్దుకుంటూ. హేమను పిలిచేడు. హేమ గబగబా వచ్చింది. రామారావు సిల్కుచీరె నొకదాని. జరీఅంచు కండువా. పంచెను బయటకుతీసి బాగున్నాయా' అని అడిగేడు.

"ఎవరికి? మనకేనా?" అని అడిగింది.

"కాదు మాచెల్లెలికి. బావకు పంపిస్తాడు" అన్నాడో

చాలా బాగున్నాయి. మనకైతే మీకింతమంచి బట్టలు దొరకవుగా! డబ్బుపోవడమే గాని ఒకసారైనా ఇంత మంచి బట్టలు తెచ్చేరా?' అనుకుంటూ విసురుగావంటింట్లోకి వెళ్ళిపోయింది.

తెల్లారింది. సంక్రాంతి పండుగ హేమ ఎందుకో చాలా హుషారుగాఉంది. ఎలాగైనాసరే తను చేసినపిండివంట కవరోజు బాగున్నాయని పించుకోవడానికొచక్కని ఉపాయం వచ్చింది. అత్తగారి సహాయంతో పందిటికల్లా. పంచభక్ష్య పరమాన్నములతో భోజనం తయారు చేసింది. భర్తకు వడ్డిస్తూ మీకు నేచేసినపిండి వంటలు నచ్చక పోవడంవల్ల. ప్రతిపండుగ మనమనుకున్నంత సంతోషప్రదంగా జరుగడం లేదు. అందుచేత అత్తగారినీరోజు పిండివంటలు చేయవలసినదిగా బ్రతిమిలాడెను. లేని ఓపిక తెచ్చుకొని ఈ రోజు అత్తగారు ప్రత్యేకం మా కోసరం మడిగట్టుకు వంటచేసేరు. బాగున్నాయా? అన్నది.

నోట్లో ముద్ద పెట్టుకుంటూనేనే చెప్పలేదు. మా అమ్మ బహురుచిగా వండగలదని అన్నాడు తృప్తిగా.

హేమ "అవునవును"ంటూ నవ్వుకుంటూ వెళ్లిపోయింది.

మధ్యాహ్నం భోజనాలయాక రామారావు పెట్టెలోమంచి బట్టలుతీసి, తాను జరీపంచె కట్టుకొని. సిల్కు చీరె భార్యమీదకు విసిరేడు.

హేమ పోతూ "ఇదేమిటి" అన్నది.



ఏ. వి. యమ్. వారి 'జీవితం' లో యస్. వరలక్ష్మి

"ఎందుకేమిటి! మనిషంటే నవ్వువుగా నీకు! అందుకోస"మని అన్నాడు విరగబడి నవ్వుతూ.

ఇంతలో వంటింట్లో ఏదో గలాభా జరిగింది, అత్తగారు లోపలనుండి "హేమా! గులాబి జాంలమీద మూత పెట్టకుండా వెళ్ళిపోయావే మమ్మా! పిల్లి ఎంగిలిచేసి, క్రిందపడద్రోసి పారిపోయింది. ఇంతకూ సమయానికి నేనుబయటకు వెళ్ళడమే, ఈ అనర్ధకము వచ్చింది. పావం! కష్టపడి ఎంతో రుచిగా తయారుచేసేవు. వాడెంతో మెచ్చుకుంటూ తిన్నాడని చెప్పేవు కూడా" అంటూ దీర్ఘాలు తీసింది.

రామారావు తెల్లబోతూ" ఏమిటో! గులాబి జాంలు అంత రుచిగా నువ్వేచేసింది?" అన్నాడు,

"ఆ!" అన్నది హేమ,

'మా అమ్మచేసిందని చెప్పేవు?" అన్నాడు కొంచెం కోపంతో,

"మరినేను చేస్తేమీకు నవ్వువుగా, అందుకోసరం అలా చెప్పేను, ఇంతకూ. మీరు...." అంటూ ఏదో చెప్పబోయింది హేమ.

"అవును. ఎత్తుకుపై యెత్తు! అంతేనా!" అన్నాడతను నవ్వుతూ.